క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని పలు గ్రామాలలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మధు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో మరమత్తుల కారణంగా కొమురవెల్లి, కిష్టంపేట, గౌరయపల్లి, రాంసాగర్, అయినాపూర్ గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. సంబంధిత గ్రామాల రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్‌ఏఎఫ్ ఫ్లాగ్ మార్చ్


ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న బలగాలు

కొమురవెల్లి(సిద్దిపేట): శాంతి భద్రతలు కాపాడడమే తమ కర్తవ్యమని చేర్యాల సీఐ శ్రీను అన్నారు. భారత హోం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్‌లోని భాగమైన ఆర్‌ఏఎఫ్(రాఫిడ్ యాక్షన్ ఫోర్స్)తో కొమురవెల్లి మల్లికార్జున ఆలయ పరిసరాలలో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టీపీ బగెల్, కొమురవెల్లి ఎస్‌ఐ రాజు, హరిబాబు, మల్లేశ్వర్‌రావు, 60 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మండల మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్‌రెడ్డి తండ్రి దామోదర్‌రెడ్డి ఆదివారం మండల పరిధిలోని చుంచనకోటలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి గ్రామానికి చేరి దామోదర్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

రూ.5లక్షల ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న కానిస్టేబుళ్లు

కోహెడ(హుస్నాబాద్)/దుబ్బాకరూరల్: మండలంలోని రామక్కపేటకు చెందిన కానిస్టేబుల్ పెంబర్తి నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన 2012కానిస్టేబుల్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు డబ్బులు సేకరించి బాధిత కుటుంబానికి ఆదివారం రూ.5లక్షలు సహాయంగా అందజేశారు. కోహెడ ఎస్‌ఐ అభిలాష్ వారికి అభినందనలు తెలియజేశారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా శ్రీకాంత్


నియామక పత్రం అందిస్తున్న ప్రతాప్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా దాసరి శ్రీకాంత్‌ను నియమిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో శ్రీకాంత్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆగంరెడ్డి, మల్లేశం, లింగం, నరేందర్, లక్ష్మీనారాయణ, నాగరాజు, భాస్కర్, రవి, ప్రసాద్, రాము, వెంకటయ్య, శ్రీనివాస్, నాని, సదానందం, అంజయ్య, సంతోష్, రమేశ్, వినీత్, మహేందర్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

100మందికి దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు అందజేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

గజ్వేల్‌రూరల్: సేవా కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయని తలకొక్కుల చంద్రకళ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు అన్నారు. స్థానిక ట్రస్టు భవనంలో తలకొక్కుల చంద్రకళ 9వ వర్ధంతి సందర్భంగా ఆదివారం 100మంది నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ లక్ష్మణ్ మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా తమ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజారాం, ప్రభాకర్, బాల్‌చంద్రం, కృష్ణమూర్తి, నర్సింహులు, శ్రీనివాస్, శ్రీరాములు, శివకుమార్, జగదీశ్వర్, మల్లేశం, దుర్గాప్రసాద్, మధుసూదన్, వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

కడుతుండగానే కూలుతున్నాయి

రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధి చెందింది కొమురవెల్లి మల్లన్న ఆలయం. ప్రతియేటా స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభంగా జరుగుతాయి. అలాంటి ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం దారుణం. నిర్మాణ దశలోనే పగుళ్లు రావడం, కొన్ని కూలిపోవడం ప్రశ్నార్థకంగా మారింది.

- క్యూ కాంప్లెక్స్ పనుల్లో నాణ్యత లోపం
- నిర్మాణంలోనే కూలుతున్న సెల్ఫ్‌లు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ఆరోపణలు


కూలిన సెల్ఫ్‌కు మరమ్మతులు..

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లన్న ఆలయంలో భక్తుల కోసం రూ.12కోట్లతో చేపట్టిన క్యూ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు కొరవడ్డాయి. కాంట్రాక్టర్ పనితీరుపై ఎన్నో ఆరోపణలు వస్తున్నాయి. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మూడు నెలలపాటు అత్యంత వైభవంగా కొనసాగుతాయి. ప్రతి ఆదివారం తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిసా, చత్తీస్‌గఢ్ నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. స్వామి దర్శనం కోసం వచ్చిన వారు క్యూలైన్లలో ఎండకు, వానకు ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆలయ ప్రాంగణంలో క్యూ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. క్యూలైన్లతో పాటు మరుగుదొడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.

కూలిన సెల్ఫ్..

నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ మొదటి నుంచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా ఆలయ అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల సాయత్రం వేళలో ఓ సెల్ఫ్ కూలిపోగా సరిచేశారు. బుధవారం సాయంత్రం భవనం బయట కిటికీ పైఉన్న మరో సెల్ఫ్ కూలిపోయింది. వరుస ఘటనలతో పనుల్లో నాణ్యతా లోపం బయట పడుతోంది. దీంతో భక్తులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

చర్యలు చేపట్టాలి

ఈ విషయమై దేవాదాయశాఖ ఉన్నతాధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్, ఆలయ ఏఈపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఆలయ ఈఈ బాలాజీ వివరణ కోరేందకు ఫోన్‌లో ప్రయత్నించగా స్పందించలేదు.

తమ పిల్లలతో 'సమగ్ర శిక్షా' నిరసన


సిద్దిపేటరూరల్: నృత్యం చేస్తున్న చిన్నారి

సిద్దిపేటరూరల్: సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 13వ రోజుకు చేరింది. నిరసనలో భాగంగా ఉద్యోగులు ఆదివారం తమ చిన్నారులతో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న తమ సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి పరిష్కరించాలన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా సీఎం ఇచ్చిన హామీలను పరిష్కరించలేదని, ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డిలో జరిగిన కార్యక్రమంలో అక్బర్‌పేట-భూంపల్లి మండల శాఖ టీపీటీఎఫ్ (తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్) నేత పెరుమాండ్ల శ్రీనివాస్ మాట్లాడారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్‌చేసి, పే స్కేల్‌ను అమలు చేయాలన్నారు. పది రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పిన్నింటికి కొమ్మూరి అభినందనలు

చేర్యాల(సిద్దిపేట): ప్రజాపాలన పాటల పుస్తకంలో తన పాటలకు చోటు దక్కించుకున్న పిన్నింటి రత్నాన్ని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదివారం అభినందించారు. పట్టణకేంద్రంలోని ప్రతాప్‌రెడ్డి నివాసంలో కొమురవెల్లి మండలం ఐనాపూర్‌కు చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కవి, గాయకుడు పిన్నింటి రత్నం తాను రచించిన రెండు పాటలు కలిగిన ప్రజాపాలన పాటల పుస్తకాన్ని కొమ్మూరికి అందించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ అభయహస్తం ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులపై ఉందన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొమురవెల్లి మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, నాయకులు శ్రీకాంత్, అంజయ్య, రమేష్, నాని, బాలయ్య, నర్సింహులు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.


కొమ్మూరికి పుస్తకం అందజేస్తున్న రత్నం

కుల, మత వివక్షతో అభివృద్ధికి ఆటంకం

రచయిత నందిని భగవాన్‌రెడ్డి

సిద్దిపేటకమాన్: కుల, మత వివక్ష వల్ల మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయని, అది ఐక్యతకు, అభివృద్ధికి ఆటంకంగా మారిందని రిటైర్డ్ ఉపాధ్యాయుడు, రచయిత నందిని భగవాన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం మంజీర రచయితల సంఘం ఆధ్వర్యంలో 'మంజీర స్వరం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనాదిగా స్థిర పడిపోయిన కులం, మతం, ప్రాంతం అనే భావనలు అసమానతకు, అనైక్యతకు దారి తీస్తోందన్నారు. సామాజిక రుగ్మతలు పోవాలంటే దేశంలో సాంస్కృతిక చైతన్యం రావాలని అందుకు కవులు, రచయితలు, సామాజిక వేత్తలు, విద్యావంతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంజీర రచయితల సంఘం అధ్యక్షుడు రంగాచారి, పాపయ్య, యాదగిరి, రాజశేఖర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భగవాన్‌రెడ్డి

త్వరలోనే అందుబాటులోకి పిల్లల పార్కు


పార్కును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్

మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కుమార్

దుబ్బాక: స్థానిక 18వ వార్డులో రూ.40లక్షలతో నిర్మించిన పిల్లల పార్కును త్వరలోనే అందబాటులోకి తెస్తామని మున్సిపల్ కమిషనర్ కల్యాణం రమేశ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన పార్కును సందర్శించి ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వారం, పది రోజుల్లో పార్కును ప్రారంభించేందకు చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు, వృద్ధులు హాయిగా సేద తీరేందుకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు గన్నె భూంరెడ్డి తదితరులు ఉన్నారు.

అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ, డీబీఎఫ్ నాయకులు

గజ్వేల్‌రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని ధర్మ సమాజ్ పార్టీ, డీబీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలోను, అనంతరావుపల్లిలో డీబీఎఫ్ ఆధ్వర్యంలోను ఆదివారం అమిత్‌షా దిష్టి బొమ్మలు దహనం చేశారు. కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా బ్యాడ్మింటన్ నూతన కార్యవర్గం

సిద్దిపేటజోన్: సిద్దిపేట జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడుగా రాజామహేందర్, ప్రధాన కార్యదర్శిగా సత్యం, కోశాధికారిగా అరుణ్, మీడియా ఇన్‌చార్జిగా స్వామితో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సాంబమూర్తి, శ్రీనివాస్, వర్మ, శంకర్, రాజు, ఆనంద్, లక్ష్మణ్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి


పరశురాములు(ఫైల్)

కొండపాక(గజ్వేల్): ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మీస పరశురాములు మృతి చెందినట్లు కుకునూరుపల్లి ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మండల పరిధిలోని మంగోల్ గ్రామానికి చెందిన గౌరైల కాపరి పరశురాములు మద్యానికి బానిసయ్యాడు. తరచూ గొర్రెలను అమ్మి మద్యం తాగేవాడు. మద్యం తాగవద్దని భార్య సుగుణమ్మ మందలించడంతో గత 18వ తేదీ రాత్రి గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు. అతడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

గజ్వేల్‌రూరల్: పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదలకు వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్‌ఎఫ్ మనోధైర్యాన్నిస్తుందన్నారు. కార్యక్రమంలో సింగన్నగూడ మాజీ సర్పంచ్ బాలకృష్ణ, ఇందుప్రియాల్ మాజీ ఎంపీటీసీ మల్లేశం, నాయకులు శ్రీనివాస్, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వం కాంగ్రెస్

మద్దూరు(హుస్నాబాద్): కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ అన్నారు. దూల్మిట్టకు చెందిన చెన్నోజు మమతకు మంజూరైన రూ.1.75లక్షల సీఎం సహాయనిధి చెక్కును ఆదివారం ఆమెకు అందజేశారు.

ఘనంగా పెన్షనర్స్ డే

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండలశాఖ అధ్యక్షుడు కర్రెడ్ల రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వికాస్ గ్రామర్ స్కూల్ ఆవరణలో పెన్షనర్స్ డే నిర్వహించారు. విశ్రాంత డీటీఓ నాగపురి బాలరాజు డీఎస్ నకారా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల కోసం నకారా చేసిన పోరాటం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కిష్టయ్య, సంఘం ప్రతినిధులు రాజిరెడ్డి, మల్లారెడ్డి, నర్సింహులు, రాజమల్లయ్య, నారాయణ, గాలయ్య, సాయిలు, రామనాథం, బాలసిద్దయ్య, నర్సయ్య, యాదగిరి, హరిరాములు, సుబ్రహ్మణ్యం, సరోజన, పద్మ, నర్సమ్మ పాల్గొన్నారు.

రైతులకు శాపంగా మారిన కాంగ్రెస్

- నీళ్లు అందించడంలో ప్రభుత్వం విఫలం
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

దుబ్బాకటౌన్: మల్లన్న సాగర్‌లో పుష్కలంగా నీళ్లున్నా, పంట పొలాలకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం రాయపోల్ మండలం తిమ్మక్కపల్లిలో పొద్దుతిరుగుడు పంటను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే కాళేశ్వరం, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయిందన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌ల నుంచి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా పిల్ల కాలువలు పూర్తిచేయాలని యేడాది నుంచి కోరుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో కాలువల నిర్మాణం పక్కన పెట్టి హైదరాబాద్‌కు నీళ్లు తీసుకెళ్ల డానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటని మండపడ్డారు. కాలువలు నిర్మించి సాగునీళ్ల విడుదల చేయకపోతే పొలాలు ఎండి పోవడం ఖాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క గుంట పొలం ఎండినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గతంలో నిర్మించిన కాలువలు పిచ్చి మొక్కలు, పూడికతో నిండిపోయాయని వాపోయారు. కాలువలు పూర్తిచేసి చెరువు, కుంటలకు, పంట పొలాలకు సాగునీరు విడుదల చేయాలని, లేకపోతే మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తరలించే నీటిని రైతులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, మాజీ జెడ్పీటీసీ యాదగిరి తదితరులున్నారు.

సేవలందించడం గొప్ప విషయం

ట్రస్టు అధ్యక్షుడు హరినాథ శర్మ

కొండపాక(గజ్వేల్): డబ్బుపై పెరుగుతున్న వ్యామోహాన్ని ప్రక్కన బెట్టి సేవా గుణంతో మమతా కంటి ఆసుపత్రి ముందుకు రావడం గొప్ప విషయమని విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు చెప్పెల హరినాథశర్మ అన్నారు. మండల పరిధిలోని మర్పడ్గలోని పంచాయతీ కార్యాలయంలో సిద్దిపేటకు చెందిన ఆసుపత్రి సహకారంతో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మమతారెడ్డి మాట్లాడుతూ పరీక్షల్లో కంటి అద్దాలు అవసరపడే వారికి త్వరలో ఉచితంగానే అందజేస్తామన్నారు. ఆర్థికంగా వెనకబడిన వారు ఆసుపత్రిని సంప్రదిస్తే నామమాత్రపు రుసుంతో వైద్యం, శస్త్ర చికిత్సలు చేస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటుకు సహకరించిన మమతా ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి హరినాథ శర్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు మర్యాల రవీందర్, గున్నాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


నేత్ర వైద్య పరీక్షలు చేస్తున్న మమతారెడ్డి

బంజారా సంఘాల బలోపేతానికి కృషి

మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

హుస్నాబాద్: దేశ వ్యాప్తంగా ఉన్న బంజారా సంఘాలను బలోపేతం చేయడం కోసం కృషి చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ సబావత్ రాములు నాయక్ పిలుపునిచ్చారు. పట్టణంలోని బంజారా భవన్‌లో జిల్లా బంజారా సేవా సంఘం కార్యకర్తలు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 15కోట్ల మంది బంజారాలు ఉన్నారన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలని, లక్కిషా బంజారా విగ్రహాన్ని పార్లమెంట్‌లో ఏర్పాటు చేయాలని, అలాగే హాథిరామ్ బాబా మహారాజ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవాలయ బోర్డు సభ్యుడిగా గోల్‌మాటిని నియమించాలని, తపశ్రీ రామారావు మహారాజ్‌కు భారతరత్న ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రమేశ్, తిరుపతి, వీరన్న, సరోజన, భీఖ్యా నాయక్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాములు

మత్తుకు యువత దూరంగా ఉండాలి

ఎస్‌ఐ మహిపాల్ రెడ్డి

దుబ్బాకటౌన్: డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, అవి జీవితాన్ని చిత్తు చేస్తాయని రాయపోల్ ఇన్‌చార్జి ఎస్‌ఐ మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కిరాణా దుకాణాలలో నార్కోటిక్ డాగ్స్‌తో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. నిషేధిత మత్తు పదార్థాలను యువత ఎక్కడైనా వాడుతున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా అక్రమంగా రవాణా చేసినా, విక్రయించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మాశెట్టి నరేశ్, సిల్వేరి ఆంజనేయులు కిరాణా దుకాణాల్లో గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ దేవయ్య, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్ స్వామి, నార్కోటిక్ బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్‌ఐ మహిపాల్ రెడ్డి

విద్యుత్ కార్మిక సంఘం నూతన కార్యవర్గం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జిల్లాశాఖ, ఉమ్మడి మెదక్‌శాఖ కార్యవర్గాన్ని ఆదివారం సిద్దిపేటలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా పయ్యావుల పరశురాములు, కార్యదర్శిగా పాప కనకయ్య, ట్రాన్స్‌కో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా కోత్వాల్ శ్రీనివాస్, కార్యదర్శిగా సింగం మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరేశ్, కార్యనిర్వహణ అధ్యక్షులుగా మల్లయ్య, శ్రవణ్ రెడ్డి, అదనపు కార్యదర్శిగా జ్యోతి, సంజీవ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ముఖ్య అతిథులుగా రాష్ట సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్‌పీడీసీఎల్ కంపెనీ సెక్రెటరీ కరెంటు రావు, ఎస్‌పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడు యూసుఫ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.


సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పరశురాం


ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్


మిరుదొడ్డి పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

మిరుదొడ్డి(దుబ్బాక): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉన్నత చదువుల నిమిత్తం దూరమై, వివిధరంగాల్లో స్థిరపడ్డ స్నేహితులందరూ తాము చదువుకున్న పాఠశాలలో ఆదివారం కలిశారు. ఆ నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురులను సన్మానించి జ్ఞాపికలు అందించారు. సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా గడిపారు.